Vyoma Online .com

# జులై 14 కరెంట్ ఎఫైర్స్

## పద్మనాభ స్వామి ఆలయ నిర్వహణ బాధ్యత ట్రావెన్‌కోర్ సంస్థానానిదే: సుప్రీం

కేరళలోని తిరువనంతపురంలో ఉన్న పద్మనాభ స్వామి ఆలయ నిర్వహణ బాధ్యత ట్రావెన్‌కర్ సంస్థానానిదే అని సుప్రీం కోర్ట్ తాజా తీర్పులో పేర్కొంది. భారత దేశంలో ట్రావెన్‌కోర్ విలీనం అయినప్పుడు ఒక ఒప్పందం కుదిరింది ఆలయ నిర్వహణ బాధ్యత సంస్థానానిదే అన్నది దాని సారాంశం. అయితే సంస్థానానికి చెందిన చివరి రాజు తిరునాల్ బలరామ వర్మ 1991లో మరణించారు. ఆయన అవివాహితుడు. వారసులు లేకపోవడంతో ఆయన సోద రుడికి ఆలయ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు.
ఈ క్రమంలో అవకతవకలు జరుగుతున్నాయని 2009లో సౌందర్ రాజన్ అనే విశ్రాంత ఐఏఎస్ అధికారి కేరళ హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వమే పాలనాధికారిగా ఉండాలంటూ 2011లో తీర్పు వెలువడింది. దీనిని సవాల్ చేస్తూ ట్రావెన్‌కోర్ సంస్థానాధీశులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా తాజా తీర్పు చెప్పింది.

## ధారవికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంస

కరోనా కట్టడిలో ముంబాయిలోని ధారవి మురికివాడా మంచి ప్రతిభ చూపిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. అటు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజలు కూడా ఎంతో జాగ్రత్తగా వ్యవహరించారని ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనోమ్ పేర్కొన్నారు. ఈ మురికివాడను 1884లో ఏర్పాటు చేశారు. ఆసియాలో అత్యధిక జనసాంద్రత ఉన్న మురికి వాడల్లో ఇద కూడా ఒకటి

## ‘UNHLPF, VNR’ విస్తరణ రూపం

యూఎన్‌హెచ్‌ఎల్‌పీఎఫ్: యూనైటెడ్ నేషన్స్ హైలెవెల్ పొలిటికల్ ప్లాట్‌ఫాం వీఎన్‌ఆర్: వాలంటరీ నేషనల్ రివ్యూ 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకుగాను ఏర్పాటు అయిందే యూఎన్‌హెచ్‌ఎల్‌పీఎఫ్, అలాగే లక్ష్యాల సాధనలో ప్రతి దేశం, తమ పురోగతిని తెలియజేసేందుకు ఉద్దేశించిందే వాలంటరీ నేషనల్ రివ్యూ

## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన అప్పులు

గత ఏడాదితో పోలిస్తే తెలుగు రాష్ట్రాల్లో అప్పులు పెరిగాయి. తెలంగాణలో రుణ భారం 38%, ఆంధ్రప్రదేశ్‌లో 42% మేర పెరిగింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం అప్పులు ఉన్న రాష్ట్రాల జాబితాలో గతేడాది తొమ్మిదో స్థానంలో ఉన్న తెలంగాణ మూడో స్థానానికి
ఆరో స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మూడోస్థానానికి చేరుకున్నాయి



Download Vyoma Online App from Google Paly Store

GET IT ON Google Play
Vyoma - Online Education